# <u>పత్రికా ప్రకటన</u>

తేది.13.12.2017.

## బ్యాగ్‌లు మరియు పర్సుల్లో నగదు, బంగారం దొంగిలించే ఇద్దరు మహిళా పాత నేరస్తులు అరెస్ట్

### *మొత్తం సుమారు రూ. 2.13 లక్షల చోరీ సొత్తు స్వాధీనం*

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ నేరాలను అరికట్టి నిందితులను పట్టుకునేందుకు పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై సిసిఎస్ పోలీసు బృందాలు నగరంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది. 13.12.2017న గవర్నరుపేట పోలీస్‌స్టేషన్ పరిధి జైహింద్ కాంప్లెక్స్ ముందు అనుమానాస్పదంగా తచ్చాడుతుండగా సిసిఎస్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో ఇద్దరు నిందితులు కలసి బస్‌లు మరియు ఆటోల్లో ప్రయాణిస్తూ చోరీలకు పాల్పడే పాత నేరస్థులుగా వెల్లడి కావడంతో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, **<u>వారి వద్ద నుండి రూ.85 వేల నగదు మరియు 82 గ్రాముల బంగారు ఆభరణాలు మొత్తం కలిసి సుమారు రూ.2.13 లక్షల చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది.</u>**

కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం పొట్టిపాడుకు చెందిన గండికోట దుర్గ అలియాస్ గుర్రం భవానీ (40) మరియు ఈమె కుమార్తె గండికోట అంకమ్మ అలియాస్ గుర్రం అంకమ్మ (19) ఇద్దరు పాత నేరస్థులు. నిందితులు ఇద్దరు ప్రస్తుతం రామవరప్పాడులో అద్దె ఇంట్లో నివాసం ఉంటూన్నారు. గతంలో చేసిన నేరాలకు సంబంధించి భవానీ జైలు శిక్ష అనుభవించగా ఈమె కుమార్తె అంకమ్మ జువనైల్ హోమ్‌కు వెళ్ళడం జరిగింది. ఇద్దరు నిందితులు కలసి రద్దీ బస్‌లు మరియు ఆటోల్లో ప్రయాణిస్తూ ప్రయాణీకులు ఏమరుపాటుగా ఉండే సమయాన్ని ఆసరాగా తీసుకుని వారి వద్ద ఉండే బ్యాగులు మరియు చిన్న పర్సుల జిప్‌లను అలికిడి లేకుండా చాకచక్యంగా తీసి, అందులో ఉండే నగదు మరియు నగలను దొంగిలించి, బాధితులు తేరుకునేలోపుగా అక్కడి నుండి జారుకుంటారు.

ఈ క్రమంలో తల్లీ కూతుళ్ళు ఇద్దరు కలసి 2017 సం॥ జనవరి నెల నుండి విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ నందు **<u>వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో-3 మరియు ఉయ్యూరు టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-2 మొత్తం 6 నేరాలకు</u>** పాల్పడటం జరిగింది.

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ నేరాలను అరికట్టి నిందితులను పట్టుకునేందుకు పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై సిసిఎస్ పోలీసు బృందాలు నగరంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.13.12.17న జైహింద్ కాంప్లెక్స్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతన్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, **<u>వారి వద్ద నుండి రూ.85 వేల నగదు మరియు 82 గ్రాముల బంగారు ఆభరణాలు మొత్తం కలిసి సుమారు రూ.2.13 లక్షల చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది.</u>**

--xx--